# ఏపీ ఆన్‌లైన్ కేంద్రాల్లో 'సెట్' దరఖాస్తులు

## అక్కడే ఫీజు చెల్లింపు ● ఆన్‌లైన్‌లో దరఖాస్తు

హైదరాబాద్, న్యూస్‌లైన్: ఎంసెట్, ఐసెట్, ఎడ్‌సెట్, లాసెట్ తదితర ప్రవేశ పరీక్షల అభ్యర్థులు ఇకపై ఏపీ ఆన్‌లైన్ కేంద్రాల్లోనూ దరఖాస్తు చేసుకోవచ్చు. అభ్యర్థులు ఆన్‌లైన్ విధానంలో వివరాలు ఎంట్రీచేసి దరఖాస్తులు సమర్పించ వచ్చని ఉన్నత విద్యామండలి కార్యదర్శి ఎం.డి. క్రిస్టోఫర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఏపీ ఆన్‌లైన్ కేంద్రాల్లోనే ఫీజు కూడా చెల్లించవచ్చు. ఆన్‌లైన్ కేంద్రాల్లో ఎలాంటి అదనపు రుసుము ఉండదు. రాష్ట్రంలోని ఏపీ ఆన్‌లైన్ కేంద్రాల వివరాల్ని www.aponline.gov.in వెబ్‌సైట్‌లో చూడవచ్చు. ప్రధాన పోస్టాఫీసులు, గుర్తించిన ఆంధ్రాబ్యాంకు బ్రాంచీలు, ఈసేవా కేంద్రాలు, 'సెట్'ల కన్వీనర్ల కార్యాలయాల్లోనూ దరఖాస్తు ఫారాలు కొనుగోలు చేసి కన్వీనర్ కార్యాలయానికి పోస్టులో పంపించవచ్చు.